TIMES OF VARTHA (26-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/26/2025 6:40 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 26 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 208 పేజీలు 08 వెల : 6/-


# మార్చి 1న లక్ష రేషన్‌కార్డులు..

**ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో పంపిణీ**

**కోడ్ కారణంగా ఈ మూడు జిల్లాలకే పరిమితం**

**మార్చి 8తరువాత మిగతా జిల్లాల్లో పంపిణీ**

**మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్**


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ లక్ష కొత్త రేషన్ కార్డులను ఒకే రోజున పంపిణీ చేయనుంది. సంక్రాంతి, జనవరి 26 అంటూ రేషన్ కార్డుల పంపిణీని వాయిదా వేస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు ముహూర్తం నిర్ణయించింది. మార్చి 1న కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వక సంవత్సరాలు గడుస్తుండడంతో తెలంగాణ ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 16,900



కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా మార్చి 1న ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో హైదరాబాద్ జిల్లాల్లో పంపిణీ

మిగతా 8లో..



## సహాయ చర్యలకు ఆటంకంగా
# నీటి ఊట, బురద

- **8 మందిని కాపాడేందుకు అత్యున్నత పరిజ్ఞానం వినియోగం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **టన్నెల్‌లో సహాయ చర్యలను పరిశీలించిన మంత్రులు అధికారులు, ప్రతినిధులతో సమీక్షా సమావేశం**
- **15 అడుగుల ఎత్తులో 200 మీటర్ల బురద**
- **కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు పూర్తయితే వేగంగా బయటకు పంపింగ్**
- **టన్నెల్‌లో 11 కిలోమీటర్ల తర్వాత నీరు**
- **11.5 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లిన రక్షణ బృందాలు**
- **13.50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్ఎల్‌బీసీ సొరంగం టన్నెల్ ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకు రావడానికి సర్వశక్తులూ ఒడ్డుతామని మంత్రులు చెప్పారు. దేశంలో అందుబాటు లో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయో గిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు అన్నారు. వారు మంగళవారం ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలను అంచనా వేశారు. అనంతరం మంత్రులు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రాజెక్టు స్థలంలోని జేపీ కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందా కుమార్ సహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, సహాయ కార్యక్రమాల్లో పాల్గొం టున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు సహాయ చర్యలపై వివరించారు.

మిగతా 8లో..

# రాష్ట్రంలో మెగా డ్రైపోర్ట్ ఏర్పాటు

- **లైఫ్‌సైన్సెస్ పాలసీ తెస్తాం.. త్వరలో 10 ఫార్మా విలేజీల ఏర్పాటు**
- **5లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు.. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తాం**
- **ఆవిష్కరణలకు కేరాఫ్ హైదరాబాద్**
- **బయో ఆసియా సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నగరాన్ని కొత్త ఆవిష్కరణలు, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10 ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఐదు లక్షలకుపైగా కొత్త ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశంలోనే మొట్ట మొదటి 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును ఏర్పాటు చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉ ండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపా యాలు అభివృద్ధి చేస్తాం." అని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన బయో ఆసియా సదస్సు-2025ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంగళవారం ప్రోత్సహించాలనే దార్శనికతతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్ వివరించారు. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీ సామర్థ్యం గల స్టేట్‌గా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందని వివరించారు. ఏఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోందని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారిందని గుర్తు చేశారు. "అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పనకు రాష్ట్రం కేరాఫ్‌గా నిలిచింది.



ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాల్లో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు తెలంగాణ రెడ్ కార్పెట్ పరుస్తోంది. చిన్న పరిశ్రమల నుంచి భారీ పరిశ్రమల వరకు అనేక రాయితీలను అందిస్తున్నాం. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టండి" అని సదస్సులో పాల్గొన్న ప్రతినిధులను సీఎం కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రత్యక్షంగా 51వేల మందికి, పరోక్షంగా 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య, మానవ వనరులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. పరిశ్రమల ఏర్పాటు తోనే ఆగిపోకుండా వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా

మిగతా 8లో..

# భక్తుల కోరికలు తీర్చే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం

ఆలయ కమిటీ సహకారంతో సర్వాంగ సుందరంగా, సకల సౌకర్యాలతో ఏర్పాట్లు



5లో..

# మాది ఇండియా టీం.. కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'మా పార్టీ ఇండియా టీం.. కాంగ్రెస్‌ది పాకిస్తాన్ టీం.. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్‌లో కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం' అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. '14 నెలల కాంగ్రెస్ పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందాం?.. ఉ ద్యోగాల కల్పన, నిధుల ఖర్చుపై బహిరంగ చర్చకు సవాల్ విసిరితే సీఎం తోకముడిచారు' అని ఆయన విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంజరు మాట్లాడారు. గుజరాత్, మధ్యప్రదేశ్‌లోనే కాదు.. తెలంగాణలోనూ ఎప్పటి నుంచో దూదేకుల వంటి సామాజిక తరగతులకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, దానికి తాము ఏనాడూ అభ్యంతరం పెట్టలేదని చెప్పారు. 12.5 శాతం ముస్లిం జనాభాలో 10.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటామని అన్నారు. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి బీసీల పొట్టకొడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఫోన్ ట్యాపింగ్ దొంగలు విదేశాలకు పారిపోయింది నిజం కాదా? అని, సీబీఐ విచారణ కోరితే హైకోర్టు ముందే తమ అడ్వకేట్ జనరల్ ఒప్పుకోని మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము మీకు లేదా? అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప పాల్గొన్నారు.

# 15 నెలలకే రేవంత్ పాలనపై ప్రజల్లో విరక్తి

- **48 గంటల్లో ఏడుగురు రైతులు చనిపోయినా.. టన్నెల్‌లో 8 మంది చిక్కుకున్నా సీఎంకు పట్టదు**
- **ఇటు ఎమ్మెల్సీ ప్రచారం.. అటు ఢిల్లీ పయనం**
- **రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్‌రెడ్డి తీరు**
- **టన్నెల్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కా రు పతనం 15 నెలల్లోపే మొదలైందని, అధికార కాంగ్రెస్ పార్టీని వీడి పెద్దసంఖ్యలో నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి మొన్న, స్టేషన్‌ఘనపూర్ నియో జకవర్గం నుంచి ఇవాళ భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. 48 గంటల్లోనే ఏడుగురు రైతులు ఆత్మ హత్య చేసుకున్నారని, టన్నెల్‌లో ఎనిమిది మంది కార్మికులు చికుకొని ఉన్నా, ముఖ్యమంత్రికి పట్టింపు లేకుండా పోయిందని, ఓ వైపు రోమ్ నగరం తగలబడుతుంటే.. మరోవైపు ఫిడేల్ వాయించిన రోమ్ చక్రవర్తి నీరో

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళ వారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్ట భద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా, ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.

## సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

**రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమీక్ష**

**ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావు లేకుండా పనిచేయాలని అధికారులకు ఆదేశం**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**





రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటు పాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్ కు సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస్టర్ కళాశాల వార్షికోత్సవం...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**







బోధన్ పట్టణంలోని మాస్టర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు, కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ చార్లెస్ ,డైరెక్టర్ అజయ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చార్లెస్ మాట్లాడుతూ. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. లక్ష్యం సాధించేవరకు ఎంత కష్టమైనా భరించి సాధించాలన్నారు.అలా అనుకున్నది సాధించినప్పుడే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకువచ్చిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఆర్య భూషణ్, సుదివ్య ,భాగ్యశ్రీ, సింధు, సన్నిచార్లెస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలతో పరిజ్ఞానం వినోదాత్మకం

**ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు**

**సిర్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం**

విద్యార్థులు పాఠశాల వయసులో అందుకునే విజ్ఞానం ఎంతో విలువైనదని, పాఠాలు చదువుకోవడంతో పాటుగా క్షేత్ర పర్యటనలు చేయడం ద్వారా అనేక విషయపరిజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, వినోదాత్మకం పొందుకోగలుగుతారని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేష్ రావు అన్నారు. మంగళవారం సిర్పూర్ ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా డిచ్పల్లి ఖిల్లా రామాలయ సందర్శనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ ఏడవ తరగతి తెలుగు పాఠ్య భాగంలో శిల్పి అనే పాఠం ఉందని, గుర్రం జాషువా రాసిన ఈ పాఠం చాలా అద్భుతమైన వర్ణనలతో శిల్పి గొప్పతనాన్ని తెలియజేసిందని, భారతీయ శిల్ప సంపద ఔన్నత్యాన్ని తెలిపిందనీ చెప్పారు. దానిని పిల్లలకు అనుభవంలోకి తీసుకు రావడానికి, పాఠం బోధించిన తర్వాత పద్యాలని విద్యార్థులకు కంఠతా నేర్పించిన తర్వాత, ఆ విద్యార్థుల్ని ఈరోజు డిచ్పల్లి ఖిల్లా రామాలయానికి తీసుకొని వచ్చి వారికి శిల్ప సౌందర్యం గురించి, శిల్పి గొప్పతనం గురించి,శిల్పాల గురించి,శిల్ప నిర్మాణ పద్ధతుల గురించి అనుభవం లోకి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటన స్ఫూర్తిని పంచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ క్షేత్ర పర్యటనలో సాంఘిక శాస్త్ర ఉపా ధ్యాయులు శ్యామల,ఏడవ తరగతి విద్యార్థులు ఆనంద్, సాయి చరణ్, సుశాంత్,మధు చరణ్, శ్రీశాంత్,సింధూజ,ప్రణూష,శ్రీ వర్షిణి, కృతిక,ప్రీతి,నీహారిక,లతిక,మధుశ్రీ పాల్గొన్నారు.

## బిజెపి, బీఆర్ఎస్ కుట్రలు బయటపెట్టిన రేవంత్ రెడ్డి

**వాస్తవాలు ప్రజలకు తెలిసాయని భయపడుతున్న ధన్పాల్, రాకేష్ రెడ్డి**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ కు వచ్చి పట్టబద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి బిఆర్ఎస్, బిజెపి కలిసి చేస్తున్న కుట్రలను వివరించడంతో అబద్ధపు ప్రచారాలు చేస్తూ తామే గెలుస్తామని భ్రమలో ఉన్న బిజెపి నాయకులు ఒక్కసారిగా కంగుతిన్నారని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు రుణమాఫీ, రైతు బోనస్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల విషయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి వంటి పథకలు అమలు చేశామని, యువకులకు స్కిల్ యూనివర్సిటీ తీసుకు వచ్చామని వివరిస్తూనే ఇవన్నీ చేస్తేనే పట్టబద్రులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయండి అని ధైర్యంగా చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డి మాటలకు కంగుతిన్న ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి ఏం మాట్లాడాలో అర్థంకాని స్థితిలో రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని అంటున్నారన్నారు. కానీ ఒక్కసారి వాళ్లు ఆలోచించాలని రేవంత్ రెడ్డి ధైర్యంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడుగుతున్నాడు కానీ బిజెపి నాయకుల లాగా పది సంవత్సరాలుగా ప్రజలకు ఒక పథకాన్ని కూడా అందించకుండా కేవలం మోడీ ముఖాన్ని చూసి ఓట్లు వేయమని అడగడం బిజెపి సిగ్గు మాలినతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి, పట్టభద్రులకు సమన్వయం చేసే విధంగా ఉండాలి అంటే నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలవాలని, నరేందర్ రెడ్డి ఒకవేళ గెలవలేక పోతే అది ప్రభుత్వానికి పట్టభద్రులకు సమన్వయం లోపించే విధంగా ఉంటుంది అని రేవంత్ రెడ్డి మాట్లాడితే దానిని అర్థం చేసుకొని బిజెపి నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులైన యువతి యువకులు ప్రభుత్వానికి పట్టభద్రులకు అనుసంధానం చేసే విధంగా నరేందర్ రెడ్డికి బ్యాలెట్ పేపర్ లో రెండో నెంబర్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామ్మూర్తి గోపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబుద్ బిన్ హందాన్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, బింగి మధుసూదన్, సాయికిరణ్,శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ పై ఎటువంటి అపోహలు నమ్మవద్దు..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



పొరుగు రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ ప్రభావంతో తెలంగాణలోనూ చికెన్,కోడి గుడ్ల విక్రయాలు మంద గించాయి. కోళ్ల ఫారాలు నిర్వహించే రైతులు, కంపెనీలు నష్టపోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కోడి మాంసం, కోడి గుడ్లు నిరభ్యంతరంగా తినవచ్చు అని చికెన్ పై వస్తున్న ఎటువంటి అపోహలు నమ్మ వద్దు అని బోధన్ పట్టణానికి చెందిన పౌల్ట్రీ వ్యాపారులు ఇలియాస్,హసన్ లు అన్నారు. మంగళ వారం బోధన్ పట్టణంలో చికెన్ పై వస్తున్న వదంతులను తొలగించే ప్రయత్నం చేశారు. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ, వెన్ క్యాబ్ సంస్థ ఆధ్వర్యం లో చికెన్ తో చేసిన వంటకాలను, ఉడికించిన కోడి గుడ్లను పంపిణి చేశారు. పౌల్ట్రీ పరిశ్రమలు దెబ్బతీసే విధంగా కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఇలియాస్ ఆవేదన వ్యక్తం చేశారు. అపోహలతో చికెన్ వ్యాపారులు దెబ్బ తిన్నారని అన్నారు. చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్ కాబ్ ప్రతినిధులు ప్రవీణ్ ,రాజు వరప్రసాద్ ,మల్లేష్ పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోటా దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం అమ్మవారి భక్తులు పద్మ రాజమణి కాశీరాం వారి కుమారుడు కోడలు పద్మ లావణ్య నరేష్ దంపతులు ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .అంతకుముందు అమ్మవారికి జలాభిషేకం, పంచామృత అభిషేకంతో పూజలు చేసి, అందంగా ముస్తాబు చేసి, ధూప,దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. కాలనీ వాసులతో సామూహిక కుంకుమార్చన మహోత్సవం చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. అన్న ప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ సభ్యులు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి, అభినం దనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వపాలని జగన్మాత యొక్క కృప, కరుణాకటాక్షములు ఎల్లవేళలా వారిపై వారి కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మవారిని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు కోటగిరి రవికుమార్, శ్రీనివాస్, బాసం కాశీరాం, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులున్నారు.



## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




తెలంగాణ రాష్ట్రంలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వకముందే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్ల పేరిట విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న దారుణాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఈ విధమైే ఫీజు దోపిడిని అరికట్టాలని, నిర్బంధంగా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఎర్పాటు చేసి ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.., రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతులు లేకుండా కొత్త బ్రాంచీలు తెరిచి, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గానీ, సంబంధిత విద్యాశాఖ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల అండదండలతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారం నిర్వహించడం చాలా బాధాకరమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పెద్ద నగరాల్లోని ప్రధాన కూడళ్లలో భారీ హోర్డింగ్ లు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తుగా అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేలా మాయ మాటలు చెప్పి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ విధంగా విద్యా వ్యవస్థను లాభాల కోసం దోచుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ముందస్తు అడ్మిషన్లు చేపట్టే విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి, బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, సుభొద్, కుశాల్, నవీన్ కృష్ణ, అంజత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/26/2025 6:40 AM Page 3



# ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, గణేష్**

**పిడిఎస్‌యు డిమాండ్, అడ్మిషన్ కరపత్రాల దగ్ధం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామబాద్ నగరంలోని గూపన్పల్లి శ్రీ చైతన్య పాఠశాల ముందు నిరసన, అడ్మిషన్ కరపత్రాల దగ్ధం చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య పూర్తిగా వ్యాపారమయ మైందని, గల్లి గల్లికి మోడల్ స్కూల్స్, ఈ టెక్నో, ఫౌండేషన్, ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్, ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నార న్నారు. ఉపాధ్యాయ అర్హతలు లేకుండానే టీచర్లుగా నియ మించుకుంటున్నారన్నారు. రేకుల షెడ్ల నుంచి మొదలుకొని అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహించడం విద్యార్థులకు ప్రమాదకరమైనవన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యా సంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ, నాసీ రకమైన విద్యని అందిస్తూ లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నార న్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు చట్ట విరుద్ధంగా కరపత్రాలు, బ్యానర్లు, యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పీఆర్ఓ లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేస్తున్నారన్నారు. దీనిని పిడిఎస్యు విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు, పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీలు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్. అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు వినోద్, నాగేష్, నసీర్, సంతోష్, సునీల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ బెల్ట్ షాప్‌లో టాస్క్ ఫోర్స్ దాడులు

**రూ.18,590ల విలువగల మద్యం బాటిల్లు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ సమీపంలోని సారంగాపూర్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ బృందం బెల్ట్ షాప్ పై దాడి నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి. హెచ్. సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ గ్రామంలో ఓ బెల్ట్ షాపు పై రైడ్ చేసింది. ఆ బెల్ట్ షాప్ లో కింగ్ ఫిషర్ బీర్లు 46, నాకౌట్ బీర్లు 12, రాయల్ స్టాగ్, గుడ్ డే, ఓల్డ్ అడ్మిరల్, రాయల్ గ్రీన్, ఆఫీసర్ ఛాయిస్, మెక్ డొనల్డ్, మ్యాజిక్ మోమెంట్, విస్కీ బాటిల్స్ పట్టుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.18,590లు ఉంటుందని ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకుడు జె. ప్రణయ్ గౌడ్ ను తదుపరి చర్య నిమిత్తం ఆరవ టౌన్ పి.ఎస్ ఎస్సై కి అప్పగించామన్నారు.

## ముమ్మరంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ముమ్మరంగా పట్టభద్రుల ఎన్నికల. ప్రచారం మాక్లూర్ మండలములో మంగళవారం జరిగింది. మాక్లూర్ మండల కాంగ్రేస్ అధ్యక్షుల రవిప్రకాష్ ఆధ్వర్యములో, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేనుసారం,మాక్లూర్ మండలగ్రామాలలో, కాంగ్రేస్ బలపరస్తున్న ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ముమ్మర ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఈయనతోపాటు మాక్లూర్ ప్రధామిక వ్యవసాయ సహాకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మండల కాంగ్రేస్ యువజన అధ్యక్షులు,వినోద్, పిఎసిసి మాజీ అధ్యక్షులు దయాకర్ రావు, రాజేశ్వర్, ఒబీసీ అధ్యక్షులు రవీందర్, నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 27న జరిగే శాసన మండలి ఎన్నికల పోలింగ్ కోసం నిజామాబాద్ జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 31,571 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 3751 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 48 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మట్టం 81 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 33 మండల కేంద్రాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 81 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయాలు, బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసు ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుంచి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిమితి లేనప్పటికీ, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మంగళవారం కలెక్టరేట్ లో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జరిపించామని వివరించారు.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలకు తొర్లికొండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగ మోహన్ తెలిపారు. ఈనెల 21న జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్మూర్, సుద్ధపల్లి క్రీడా మైదానాలలో జరిగిన జిల్లా బేస్ బాల్ సబ్ జూనియర్ జట్టు ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలికల విభాగంలో ఆర్. గంగోత్రి, బి. మైత్రి, జీ. వనజ, జి. సరిత ఎంపికయ్యారు. అదేవిధంగా బాలుర విభాగంలో డి. మురళి, బి. విష్ణు చైతన్య, సి. హెచ్. సుశాంత్, ఎం. శివ పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ప్రబబుల్స్ జట్టుకు ఎంపికయ్యారు. జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్, సుద్ధపల్లి లలో ఈనెల 22 నుంచి 25 వరకు జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని తుది జట్టుకు ఎంపికై ఈనెల 28 నుంచి 2 వరకు కేజీ టు పీజీ గ్రౌండ్ గజ్వేల్, సిద్దిపేట్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ అభినందించారు. క్రీడల వల్ల దృఢత్వంతో పాటు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరి ఉదయం సాయంత్రం క్రీడలలో పాల్గొనాలని, రాష్ట్ర పోటీల్లో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపి జాతీయ పోటీలకు ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, పల్లె గంగాధర్, గౌతమి, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయి

**ఈ ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి పునాది**

**అంజిరెడ్డి, కొమురయ్యల విజయానికి కర్తవ్యాబోధంతో పని చేయాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





తాజాగా ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఫలితాలు తెలంగాణలోనూ పునరావృతం అవుతున్నాయని నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అన్నారు. బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన నిఖిల్ సాయి హెూటల్ లో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ఏజెంట్ల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ, తపాస్ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్యను, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని కోరారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయని, ఢిల్లీలో మొదలైన భాజపా విజయం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పునాది పడబోతుందన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ తన ఓటమిని ముందే అంగీకరించిందని నిన్న రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి స్పష్టంగా కనబడిందన్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వ్యాపార ధోరణి, విద్యార్థుల ఫీజుల పట్ల ఆయన వ్యవహరించే తీరు కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో ఉన్న అసహనంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే ఆ పార్టీ పతనానికి పునాది కాబోతుందన్నారు. అనంతరం ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లో పాటించాల్సిన విధానాలపైన పోలింగ్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఎన్నికలో మనం విజయపథాన్ని అందుకోవాలంటే, ప్రతి కార్యకర్త కర్తవ్యభోదంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శైవక్షేత్రాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శైవ క్షేత్రాలు అందంగా ముస్తా బయ్యాయి.ఎడపల్లిలో ఆదేశ లింగం ఆలయం, కుర్నపల్లిలో ఉమామహేశ్వర ఆలయం,జానకంపేట్ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అలయంవద్ద గల ఉపశివాలయం,ఠాణాకలాన్ గ్రామ శివారులో గల ఆలయం, జాన్కంపేట గ్రామ శివారులోని స్వయంభూ శివాలయంతో పాటు వడ్డేపల్లి గ్రామ శివారులో గల శివాలయాలు నేడు భక్తులతో కిటకిటలాడనున్నాయి. ఈ మేరకు ఆలయాల వద్ద ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.శివరాత్రి పురస్కరించుకుని కుర్నపల్లి,ఠాణాకలాన్ గ్రామ శివాలయాల్లో జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయనిర్వాహకులు తెలిపారు.అలాగే రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకోనున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు పర్యవేక్షించారు.శివరాత్రి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



## పేద కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉమాకాంత్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు.ఆపేద కుటుంబ ఖర్చులకు గాను గ్రామానికి చెందిన దండెం కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటారు.ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన ఉమాకాంత్ అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మరణించారు.మృతుడి కుటుంబం నిరుపేద కావడంతో ఆయన కుటుంబనికి గ్రామానికి చెందిన దండెం కుమార్, స్నేహితులు కలసి విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి రూ.19400 నగదును అందజేశారు.బాధిత కుటుంబ సభ్యుల తరపున గ్రామ పెద్దలు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దండెం సాయిలు, విలేజ్ కమిటీ చైర్మన్ అంజనీ కుమార్, మెహతాబ్,చంద్రప్రకాష్,విశాల్,ఇస్మాయిల్, మోర్ విజయ్,తాడేంఅనిల్, నీరడి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



27న జరిగే శాసనమండలి ఎన్నికల్లో సిపిఎం పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రకారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి నీ ఓడించటానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ రాష్ట్ర ప్రజలను విస్మరించి బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు చూపెట్టకపోవడంతో పాటు నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన పసుపు బోర్డు ఏర్పాటు కొరకు నిధులను కేటాయించకపోవడం, బోధన్ టు బీదర్ రైల్వే లైన్ మార్గాన్ని ఏర్పాటు చేయటానికి ఈ బడ్జెట్లో ప్రతిపాదనలు లేకపోవడం, అదేవిధంగా ఆర్మూర్ నుంచి ఏర్పాటుకు అనేక సంవత్సరాల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు జరపకపోవడం మూలంగా ఈ జిల్లా ప్రజల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం కూడా బిజెపి పట్టించుకోకపోవడం మూలంగా ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించాలని పిలుపునిచ్చారు. అందుకొరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ నిర్ణయించిందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రాంత ఉపాధ్యాయులు బిజెపి అభ్యర్థిని ఓడించటానికి టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కు ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భావోద్వేగాలతో ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నించే బిజెపి గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కేంద్రం నుంచి ఎటువంటి నిధులను తీసుకురాకుండా ఉన్నప్పటికీ ప్రజలు తమనే ఆదరిస్తారని భ్రమలు పెరుగుతున్నాయని, వాటిని ప్రజలు అర్థం చేసుకొని బిజెపికి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/26/2025 6:40 AM Page 4



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

బుధవారం,
26-02-2025



## సిఎం రేవంత్ మాటలతో బిసి ఎమ్మెల్సీల అభ్యర్థుల విజయం ఖాయం అయ్యింది

**రాష్ట్రంలో రెడ్డిల పాలన పోవాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీ అభ్యర్థులే గెలవబోతున్నారని, బీసీ అభ్యర్థుల వంద శాతం ఖాయమైందనేందుకు నిన్న నిజామాబాద్ లో జరిగిన పట్టభద్రుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఓటములతో తమకు ఎలాంటి నష్టం లేదని, వారి ఓటమి వల్ల ప్రభుత్వానికి వచ్చే డొకాయేమీ లేదని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓటమిని చెప్పకనే చెప్పారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నేడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక డిఆర్అర్ పంక్షన్ హాల్ బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే - సీటు మనదే, మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రానికి జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేశారన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులైన మల్క కొమరయ్య, ప్రసన్న హరికృష్ణ లను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్డిల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, నియోజకవర్గంలో 90 శాతం బడుగు బలహీన వర్గాల వాళ్లు తమ ఓటు తాము వేసుకుంటే ఐదు శాతం కూడా లేని అభ్యర్థులు ఓడిపోవడం ఖాయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్డిలకు బి ఫామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారన్నారు. బీసీలు గెలువడం ద్వార బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో రెడ్డిల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికా రం కైవసం చేసుకోవాలని ఆయన పిల్పునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కంచరి రవికుమార్, అసోసియేటడ్ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు జగదీశ్వర్, కమల్

**వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాదుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాదు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వర్ రావు, కార్యదర్శి కమల్ ఇనాని కలిసి పుష్పగుచాన్ని సమర్పించారు. అదేవిధంగా నిజామాబాదు వ్యాపారుల సమస్యలపై ఒక మెమోరాండం సమర్పించారు. స్థానికంగా ఒక ఇండస్ట్రియల్ కారిడోర్ ఏర్పాటు చేయాలని, నూతన పరిశ్రమాలను స్థాపించాలని, డ్రైపోర్ట్ శాంక్షన్ చేయాలని, వ్యాపారాస్తులను ట్రేడ్ లైసెన్స్ ఫీ పేరున వేధింపులు మానుకోవాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్షుడు జగదీశ్వరరావు తెలిపారు.

## ఎన్నికల కోడ్ తర్వాత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

**రాష్ట్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, సత్యనారాయణ**

**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యవర్గ సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, సత్యనారాయణ అన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ హాజరయ్యారు. కొత్తగా ఎంపికైన నిజామాబాదు టీజీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్ , కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఎన్నికల కోడ్ తరువాత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నట్లు జాయింట్ యాక్షన్ కమిటీ, టీజీవస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగులు ఎన్నికల విధులలో పాల్గొంటారు కానీ ఓటు హక్కు వినియోగించుకోరు అనే అపవాదును తొలగించుకొనుటకు తప్పకుండా అందరూ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును 100% వినియోగించుకోవాలని రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రావు, దేవిసింగ్, దండు స్వామి, రామస్వామి, తదితర జిల్లా గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



మండలంలోని కందకుర్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.రెంజల్ మండలం సాటాపూర్ కు చెందిన కుర్మ గంగారాం అనే వ్యక్తి మహారాష్ట్ర నుండి కందకుర్తి కి టివిఎస్ ఎక్సల్ పై తిరిగి వస్తుండగా ఓగుర్తు తెలియని వాహనం డీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై నుండి ఆయన రోడ్డుపై పడగా తలకుతీవ్ర గాయలై తీవ్రంగా రక్త స్రావమై అక్కడిక్కడే మృతి చెందాండు.స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బారులు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌లో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్ లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగిం చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజున ప్రత్యేక ఆకస్మిక సెలవు వాడుకొనుటకు, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు.

## చిన్న గూడూరులో గడ్డి వాములు దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండల కేంద్రంలో ప్రమాదవశాత్తూ రెండు గడ్డి వాములు కాలిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే చిన్న గూడూరు గ్రామానికి చెందిన మొగిలి రామచంద్రు, నాగేష్,కి చెందిన ఆరు ఎకరాల గడ్డి వాము అగ్నికి ఆహుతి అయింది.పశువుల నోటి కాడి మేత దగ్ధం కావటంతో భాదితులు లబోదిబో మని అంటున్నారు.స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకస్తున్నారు.

## యోగాలో సత్తా చాటిన కొంపెల్లి రమేష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో డ్రీమ్ యోగ ఫిట్నెస్ సొసైటీ నిర్వహించి న తెలంగాణ స్థాయి యోగా పోటీలలో పట్టణానికి చెందిన కొంపల్లి రమేష్ కుమార్ నాలుగు విభాగాల్లో ఫస్ట్ ప్లేస్ సాధించారు. కొంపల్లి రమేష్ యోగాపుత్ర అవార్డుతో పాటు యోగ ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి, 56 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల కేటగిరిలో ప్రథమ బహుమతి, 30 సంవత్సరాలు దాటిన పురుషుల విభాగంలో ఛాంపియన్ షిప్ సాధించారు. ఈ సందర్భంగా రమేష్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ కొంపెల్లి మాట్లాడుతూ, ఆరోగ్య వంతుడైన వ్యక్తి జీవితంలో ఏదైనా సాధిస్తాడని ఆరోగ్యానికి మించిన సంపద సృష్టిలో ఏదీ లేదని యోగ చేయడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం ఏర్పడుతుందని కాబట్టి అందరు యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.

## బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్స్ లు, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 27న జరుగనున్న శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లు, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఆరోగ్యం కొరకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-02-2025


# భక్తుల కోరికలు తీర్చే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం

**ఆలయ కమిటీ సహకారంతో సర్వాంగ సుందరంగా, సకల సౌకర్యాలతో ఏర్పాట్లు**

**కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు 9 కిలోమీటర్ల దూరమున, మహబూబాబాద్– మరిపెడ జాతీయ రహ దారి మార్గములో కురవి మండల కేంద్రమునందు కొలువుదీరిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ము. చరిత్ర :- క్రీశ. 850 ప్రాంతములో వేంగి రాజధానిగా చేసుకొని పాలించు చాళుక్యుల సామంతులైన రాష్ట్రకూట రాజైన భీమరాజు ఈ కురవి( కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్థము) నగరమును రాజధానిగా చేసుకొని పాలించుచున్న కాలములో భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయము నిర్మించినట్లుగా చారిత్రక ప్రతీతి. తదనంతరము కాకతీయ తొలి స్వతంత్ర రాజైన ఒకటవ బేతరాజు జీర్ణోద్ధరణ గావించినట్లు ఆతర్వాత రెండవ బేతరాజు ఈ కురవి నగరమునకు ఆనుకొనియున్న పెద్ద తటాకమును త్రవ్వించి నట్లు చరిత్ర తెలుపుతున్నది. సకల శక్తిమూర్తి వరాల ప్రదాత అయిన శ్రీ వీరభద్రస్వామివారు పడమటముఖుడై దశహస్తుడై, త్రి నేత్రుడై, రౌద్రపరాక్రమ ములతో విలసిల్లుతూ దక్షిణ హస్తములలో ఒకటవ హస్తములో ఖడ్గము, రెండవ హస్తములో త్రిశూలము మూడవ హస్తములో పుష్పము, నాలుగవ హస్తములో గధ , ఐదవ హస్తములో దండము, వామ హస్తములందు ఒకటవ హస్త ములో ధమరుకము, రెండవ హస్తములో సర్పము, మూడవ హస్తములో విల్లు, నాలుగవ హస్తములో బాణము మరియు ఐదవ హస్తములో ముద్గరము ధరించి భక్తుల పాలిటి కల్పతరువుగా, పిలిచిన పలికే దైవముగా వెలుగొందుచు న్నాడు. సమస్తములైన భూత, ప్రేత పిశాచ గణాలు, శాకినీ,ఢాకినీ, కామినీ, వంటి ప్రమాధ గణ పిశాచాలు ఈయన అధీనము. రుద్రగణాలు ఈయనను సేవిస్తాయి. విపత్కర సమయంలో దిక్కుతోచని పరిస్థితిలో భక్తులను ఆదుకొనే పరమభోళామూర్తి. సమస్త క్షుద్ర గణాలకు వీరభద్రుడంటే పరమ భయం. స్వామిని తలంచిన వారికి, సేవించిన వారికి పిశాచ బాధలు, సర్వధోషాలు,క్షుద్ర శక్తులు దరిజేరవు. శ్రీ స్వామివారి కుడివైపు కొద్ది సమీపములో విజయగణపతి వెలసియు న్నాడు. శ్రీ స్వామివారి పాదముల క్రింద నందీశ్వరుడు శ్రీ స్వామివారి వాహనముగా వెలసి యున్నారు. శ్రీ వీరభద్రస్వామివారి ఆయుధం పేరు పట్టేశం. శ్రీ స్వామివారికి ఎడమ వైపు చతుర్భుజములు కలిగి శ్రీ భద్రకాళీ అమ్మవారు వెలసియున్నారు. శ్రీ భద్రకాళీ అమ్మవారికి కుడివైపు మొదటి హస్తమున త్రిశూలం, రెండవ హస్తములో సల్పసిద్ధితో హృదయాన్ని స్పందింప చేయునట్లు గా సదా అభయమిస్తూ వామహస్తములలో మొదటి హస్తములో పద్మము, రెండవ హస్తముతో భువిని శాశ్వితముగా నిలుపుమని ఆశీర్వదించి నట్లు దర్శినమిచ్చు చున్నది. శ్రీ స్వామివారి మండపములో సమాంతరముగా ఇరువైపుల పరమశివుడు (లింగాకార ములో) వెలసియు న్నాడు. మండపములో దక్షిణ భాగమున సప్తమాతృకలు వెలసియున్నారు. ఈ ఆలయమునకు దక్షిణ దిశలో ప్రకార ము బయట శ్రీ భద్రకాళీ అమ్మవారు స్వయం వ్యక్తమూర్తిగా వెలసి భక్తుల కోర్కెలను తీర్చి అనేక పూజలందుకొనుచున్నది. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ వీరభద్రస్వామి ఉత్సవాలు మహాశివరాత్రి అంకురార్పణతో మొదలై 16 రోజుల పండుగ వరకు నిత్యము వేలాది భక్త జన సందోహం లో విలసిల్లుతూ ఉ ంటారు. నేడు జరిగే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి కార్యనిర్వహణాధికారి సత్యనారా యణ, ఆలయ కమిటీ సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా,సకల సౌకర్యాలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# చందూర్‌లో జోరుగా బిజెపి నాయకుల ప్రచారం...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూరు మండల కేంద్రంలో మంగళవారం బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రాడ్యుయేషన్ ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థి అంజిరెడ్డికి సపోర్ట్ చేసి గెలిపించాలంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాడిశెట్టి విట్టల్, సీనియర్



నాయకులు చింతం నరసింహులు, బోరిగం రాజు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నామవరం క్రాస్ రోడ్డు వద్ద చింతకాని పోలీస్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీలలో హెల్మెట్ పెట్టను వారిపై , లైసెన్సు సంబంధించిన కాగితాలులేని వారిపై ఫైన్ విధించినారు. అదేవిధంగా పెండింగ్ బకాయిలు ఉ న్న వారి దగ్గర నుంచి చలానాలు వసూలు చేసినారు.



# రఘురాం రెడ్డిని కలిసిన దేశిన్ని

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మంఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేశిన్ని గోపాల్ రావు. సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకుని వచ్చినారు.

# అంగరంగ వైభవంగా మహాదేవుడి కళ్యాణ మహోత్సవం..

**ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్, జీవీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు శివాలయాలలో పార్వతిపరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలోనూ, ఫతే నగర్ లోని శివాలయంలోనూ మంగళవారం మహాదేవుడి కళ్యాణం కమనీయంగా, వీనుల విందుగా జరిగింది. ఈ కళ్యాణ ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై దేవేరుల కళ్యాణం తిలకించారు.స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పా రెడ్డి , కుక్కల రమేష్, మేకల రమేష్, కుక్కల రాజు, గూడెపు నాగరాజు, వరహాల స్వామి, శివా చౌదరి, బాలరాజు, నరేష్, రాజ్ పటేల్ ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ శ్రీ భ్రమ రాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నందు 23'వ తేదీ నుండి నిర్వహిస్తున్న పంచదశ బ్రహ్మోత్సవాలు, 32'వ మహా శివరాత్రి మహోత్సవల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, ఆలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణ కుంభ స్వాగతం పలికిన అనంతరం, రాజేశ్వరరావు, స్వామివారి దివ్యదర్శనము, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వారికి వేదశిర్వచనం ప్రసాదించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నందుకు వడ్డేపల్లి రాజే శ్వరరావుని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, అనంతరం వారు ఆలయంలో శివరాత్రి పర్వదినాన నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షులు కిరణ్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పీ.ఎస్. ఎన్.మూర్తి, ప్రధాన కార్యదర్శి టీ.సి.ప్రసాద్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జూకంటి శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ 2025 పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం టాస్క్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారికి ఉన్న ఆసక్తిని చూపించుకునే అవకాశం దక్కుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి శుభ పరిణామం అని ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం పాల్గొని విద్యార్థులను ప్రేరేపించేలా వారికి మంచి ప్రగతి సూత్రాలను వివరించారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లేలా కృషి చేయడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కూకట్ పల్లి టీమ్ నుండి వర్షిత్, రాధా శ్రీ, సందీప్, సుకుమార్, అహ్మద్, అరవింద్, అఖిల్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడంలో శ్రీకాంత్ ప్రముఖ పాత్రను పోషించారు.




# దాబా హెూటల్‌పై పోలీసుల దాడులు.. మద్యం స్వాధీనం..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో ఓదాబా హెూటల్ లోమద్యం అమ్మకాలు నిర్వహిస్తు న్నారన్న సమాచారం మేరకు మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించి 29లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఎడపల్లి పోలీసుల అద్వర్యంలో సోదాలు నిర్వహించి సుమారు 29లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని దాబా యజమానిపై కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం నిలువ ఉంచరాదని, ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం నిలువచేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎడపల్లి ఎస్సై తెలిపారు.అక్రమ మద్యం నిలువలు ఉన్నట్లు సమాచారం ఉంటే వెంటనే తమకు తెలియపర్చాలని ప్రజలను ఆయన కోరారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై తెలిపారు.

# ఘనంగా గాలిబ్ షహీద్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు..

**ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్**

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల్లో ఉన్న హాజరత్ గాలిబ్ షహీద్ దర్గా షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మహ్మద్ రజాక్ హాజరై హాజరత్ గాలిబ్ షహీద్ దర్గా షరీఫ్ బాబాకి చద్దర్ పూలు అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుకున్నారు.రానున్న రోజుల్లో గాలిబ్ షహీద్ దర్గా రాష్ట్రంలో ప్రత్యేక పర్యటన కేంద్రంగా మారుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకులు ఎండి జావిద్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండి ఖాలేక్,మహ్మద్ జమీల్, హమీద్, ఉస్మాన్, జహంగీర్, మాజిద్, రేహాన్, అమాన్, ఉమర్, ఖలీల్, ఖదీర్, సద్దాం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం..

**కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ సదానందంకు అభినందనలు**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సదానందం అధ్యక్షత వహించగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదర్ గౌడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మహబూబాబాద్ జిల్లాలోని కల్వల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కళ్లెం వీరారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు హెడ్మాస్టర్ రాందాస్ , తాళ్లపూస పెల్లి హెడ్మాస్టర్ కనకయ్య, జమాల్ల పెల్లి హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, పెనుగొండ హై స్కూల్ హెడ్మాస్టర్ యాదగిరి, రాజోలు హై స్కూల్ ఇన్చార్జి హెడ్ మాస్టర్ కళ్లెం వెంకటరెడ్డి, కంబాల పెల్లి ఇంచార్జి హెచ్ఎం సామ మల్లారెడ్డి, అధ్యాపకులు సంజీవ రమేష్, తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నయీమ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ గణేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి లెక్చర్ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, అనుమాల సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ బుద్యా నాయక్ లు పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించాల్సి ఉంటుందని నిరంతరం అభ్యసనం అలవాటు చేసుకోవాలని సమాజంలో మనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ అన్నట్లు సమాజంలోని అన్ని సమస్యలకు విధేయ ఆయుధమని ఆయుధం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆ వైపుగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. చదువుతోపాటు ఉన్నతమైన విలువలు ఉద్యోగాలు అత్యుత్తమ జీవన విధానాన్ని ఏర్పరుచుకోవాలని సూచించారు కళాశాలలో గత సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాయని, ఆ ఫలితాలకు కారణమైన అధ్యాపకులను అభినందించారు. రాష్ట్ర స్థాయి మార్కులతో పాటు కళాశాల క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉ ందని 416 మంది విద్యార్థులతో ఉన్న ఈ కళాశాల భవిష్యత్తులో 500 అడ్మిషన్లు దాటి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని కోరారు కళాశాలలో విద్యార్థులకు సంబంధించి అన్ని సౌకర్యాలను చక్కని వాతావరణాన్ని కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ సదానందాన్ని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శివరాత్రికి ముస్తాబైన శివలయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





మహాశివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. పండుగ నేపథ్యంలో భక్తులు భారీగా తరలిరానున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టి నీలకంఠుడికి మొక్కులు చెల్లించుకొనున్నారు. ఈ క్రమంలో ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. శివరాత్రి నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గంలోని ఆయా శివాలయాల పై ప్రత్యేక కథనం..

### బోర్లం ఆది బసవేశ్వర ఆలయం..

బాన్సువాడ మండలం బోర్లం ఆది బసవేశ్వర ఆలయం. స్వయంభు ఆలయం గర్భగుడిలోని ఆదిబసవేశ్వరుడి నంది విగ్రహం ఏటేటా పెరుగుతూ అనుగ్రహి స్తున్నాడని భక్తుల నమ్మకం. ఈ ఆలయా నికి దాదాపు 400 సంవత్సరాల చరిత్ర ఉంది.

### 1500 ఏళ్ల క్రితం నిర్మాణం....

నసురుల్లాబాద్ మండలం దుర్గి గ్రామ శివారులోని సోమలింగేశ్వర ఆలయాన్ని సోమభూపాలుడని రాజు 1500 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆలయానికి పశ్చిమాన కోనేరు ఉంది. భక్తుల కోరికలు తీర్చే లింగేశ్వరుడిగా ఈ ఆలయం పేరుగాంచింది.

### జోడు లింగాల ఆలయం...

బీర్కూర్ లోని మల్లన్న ఆలయాన్ని జోడు లింగాల ఆలయంగా పిలుస్తారు. ఈ ఆలయంలో పాండవులు జోడు లింగాలను ప్రతిష్టించారని ప్రతి తీ. ఆలయంలోని జోడు లింగాలపైన



నవగ్రహాలు ఉండటం మరో విశేషం. తెలంగాణ రాష్ట్రంలో జోడు లింగాలు ఒకటి బీర్కూర్ లో ఉండగా, మరొకటి కాళేశ్వరం లో ఉంది.

### దక్షిణ కాశి....

బాన్సువాడ డివిజన్ పరిధి బిచ్కుంద లోని కాశీ విశ్వనాథ ఆలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాం చింది సద్గురు బసవలింగప్ప స్వామి మఠం సంస్థాన్ వారు ఈ ఆలయాన్ని నిర్వహిస్తున్నారు. 12వ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. ముచ్కుంద అనే మహర్షి ఇక్కడ శివలింగం ప్రతిష్టించారని కథనం ప్రచారంలో ఉంది ఇక్కడ ఉన్న నేతిబావి ఎంతో ప్రసిద్ధి చెందింది.

### వేద విద్య....

మట్ సంస్థాన్ ఆధ్వర్యంలో 15 ఏళ్లుగా ఆలయం వద్ద వేద పాఠశా లను నిర్వహిస్తున్నారు. 50 నుంచి 60 మంది విద్యార్థులు ఇక్కడ వేదాలు నేర్చుకుంటారు. కులాలకు అతీతంగా ఇక్కడ వేదాలను నేర్పిస్తారు. ఈ ఆలయంలో జరిగే శివరాత్రి వేడుకలకు ఇతర రాష్ట్రాల భక్తులు కూడా తరలివస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. పీఠాధిపతి సోమలింగ శివాచార్య మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తారు. కళ్యాణ్ ఉత్సవం ఘనంగా నిర్వహించడానికి భారీ సెట్టింగ్ ఏర్పాటు చేశారు.

## బీర్కూర్లో జాతీయ సైన్స్ మేళ...

### విద్యార్థులు చేసిన పరికరాలు అబ్బుర పరిచాయి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకోవడానికి పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ మేళలు విద్యార్థుల్లో నూతన ఉత్సవాన్ని నింపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మంగళవారం జాతీయ సైన్స్ నోత్సవంపురస్కరించుకొని కామారెడ్డి జిల్లా బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ మేళ కు విద్యార్థుల నుంచి అపురూప స్పందన కనిపించింది. ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో ఈ సైన్స్ మేళ కొనసాగింది . బీర్కూర్ మండలం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వారు ప్రదర్శించిన పరికరాలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఏర్పాటు చేసిన ఈ సైన్స్ మేళ కు మండల గురించి పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు.. రూ.2000లతో ఈ సెన్సార్ కారులో ఏర్పాటు చేసుకుంటే, అగ్ని ప్రమాదం, కాలుష్య ప్రమాదం, నీటి ప్రమాదం నుంచి ఏ విధంగా గట్టిగా విద్యార్థులు చూపించారు. గుండె ఏ విధంగా పనిచేస్తుంది, గుండెపోటు ఎందుకు వస్తుంది, అన్న దాని మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, విద్యాభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు

### తెలిపిన కూన సత్యం గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలని పిఎస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం లో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కూన సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు రాములు నాయక్ తల్లీ అకాల మరణం..

### రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మోతి నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు రాములు నాయక్ తల్లీ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## పోలింగ్ బూతులను పరిశీలించిన తాసిల్దార్ సతీష్ రెడ్డి ఎస్సై ఆంజనేయులు



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారిలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను మంగళవారం గాంధారి తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు, ఆర్ఐ ప్రదీప్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

## ఎమ్మెల్సీ చివరి రోజు ప్రచారంలో సిద్దాపూర్ గ్రామ అధ్యక్షుడు

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

వర్ని మండలం లోని సిద్దాపూర్ గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చివరి రోజు ఇంటి ఇంటి కి వెళ్లి ప్రచారం చేసిన బీజేపీ గ్రామ అధ్యక్షుడు బామన్ అజయ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రము స్వర్ణ రాష్ట్రము అవుతుందని మరియు బీజేపీ దేశం లో చేస్తున్న అభివృద్ధి చేస్తున్న పనులను ఓటర్ లకు సూచించారు. ఈ సందర్బంగా బాన్సవాడ బీజేపీ ఆఫీస్లో జాతీయ బీజేపీ ఉపాధ్యక్షురాలు, బీజేపీ మహబూబ్నగర్ ఎం. పి డి. కే అరుణ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని ఆయన తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా పటాన్చెరు 100 పడకల ఆసుపత్రి

టైమ్స్ఆఫ్ వార్త ప్రతినిధి




పేదల కోసం మెరుగైన వైద్య సేవలందించాల్సిన ప్రభుత్వ ఆస్పత్రిలో చేతులు తడిపితే గానీ వైద్య సేవలందే పరిస్థితి లేదు. గర్భిణీ స్త్రీలను అడ్మిట్ చేసుకోవాలంటే ముందు సిబ్బందికి డబ్బులు ఇస్తే కానీ చేసుకోని దుస్థితి. ఆపరేషన్లు సైతం ఇష్టారీతిగా నిర్లక్ష్యంగా చేస్తూ గర్భిణీలను ఇబ్బందులకు గురిచేయడం, రోగులకు అందించాల్సిన భోజనం సైతం మంచిగా లేకపోవడంతో రోగుల బంధువులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఘటన పటాన్చెరు ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణ ప్రభుత్వాస్పత్రిలో కాంట్రాక్టు సిబ్బంది రోగుల వద్ద చేతివాటం చూపుతున్నారు. డెలివరీ కోసం వచ్చిన వారి వద్ద డబ్బులు వసూలు చేస్తూ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. వార్డు బాయ్ నుంచి వైద్యం చేసే సిబ్బంది వరకు రోగుల వద్ద నుంచి బాహాటంగానే డబ్బులు వసూలు చేస్తున్నారు. ఓ గర్భిణీకి సిజేరియన్ చేసి వారం రోజులు గడుస్తున్నా కుట్లు సరిగా వేయకపోవడంతో చీము పట్టి ఇబ్బందికి గురవుతోంది. డబ్బులు లేకనే ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే ఇక్కడ కూడా డబ్బులు వసూలు చేయడమేంటని రోగులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోగులకు ఇచ్చే ఆహారం సైతం మాడిపోయింది పెడుతున్నారని, ఈ ఆహారం తినలేక బయట నుంచి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ జిల్లాలోనే ఇలాంటి దుస్థితి ఉంటే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెబుతున్నారు. ఇదే విషయంలో ఆసుపత్రి సూపర్డెంట్ ని మీడియా వాళ్ళు సంప్రదించగా, అన్నా అవకతవకలపై కమిటీ వేసి అలాంటివి వాటికి పాల్పడిన వారిని వెంటనే సస్పెండ్ చేస్తానని తెలిపారు

## బాన్సువాడ జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా శివ దీక్ష స్వాముల మహా పడిపూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పీఎస్ఆర్ జర్నలిస్ట్ కాలనీలో సోమవారం శివదీక్ష గురు స్వామి గాండ్ల సుభాష్ ఆధ్వర్యంలో శివదీక్ష స్వాముల మహా పడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివలింగానికి జల అభిషేకం, పంచామృత అభిషేకం, తో పాటు ప్రత్యేక పూజలు చేపట్టి, దూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. అనంతరం భక్తి గీతాలతో భజన కార్యక్రమం చేపట్టారు. శివ దీక్ష స్వాములు, భక్తులు, భక్తి గీతాలతో ఆడుతూ, పాడుతూ, భక్తి రసంలో మునిగితేలారు. భక్తి గీతాలతో, శివనామ స్మరణతో జర్నలిస్ట్ కాలనీ ప్రాంగణం మారుమోగింది. అనంతరం శివదీక్ష స్వాములకు, భక్తులకు, అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష మాలాధారణ స్వాములు, జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, హిందూ బంధువులు, తదితరులు, భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ, ప్రసాద, నైవేద్యాలు తోపాటు బి క్షను స్వీకరించి శివపార్వతుల కృపకు పాత్రులయ్యారు.

## బీర్కూర్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రం లో పట్టభద్రులు ఈనెల 27 వ తేదీన జరగనున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును మన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీర్కూర్ మండల కేంద్రం లో యువ నాయకులు శశి కాంత్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారంనిర్వహించారు. అనంతరం ఓటర్స్ కి ఓటర్లు స్లిపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యువ నాయకు పృథ్వి,అశోక్, మేఘనాథ్, మదన్,పవన్, తదితరులు, పాల్గొన్నారు.

## ఎక్స్పోజర్ విజిట్లో గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి




పిఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి 8వ 9వ తరగతి విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ లోభాగంగా యాదాద్రి, స్వర్ణగిరి ,సిద్దిపేట్ కోమటి చెరువులను సందర్శించడం జరిగింది. చారిత్రక కట్టడాలు , పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణ శైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలుసుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. విజ్ఞానాన్ని పెంపొందించే ఈ సందర్శనలోఉపాధ్యాయ బృందం రాజా పండిత్, మల్లేష్ ,శ్రీదేవి ,వనజ ,రాధాదేవి, చక్రధర్ ,శరణ్య ,సంగీత, జ్ఞానేశ్వర్, బాల్ రెడ్డి, నాగలక్ష్మి ,సాయిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర ఆలయ నూతన పూజారిగా కార్తీక్ స్వామి

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలోని ప్రముఖ దేవాలయం శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం ఈ ఆలయ నూతన పూజారిగా మఠం కార్తిక్ స్వామిని నియమించారు, కార్తిక్ స్వామిని గ్రామస్తులందరు సన్మానం చేసి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్తులందరు మాట్లాడుతూ రాబోయే మహాశివరాత్రి వేడుకలని ఘనంగా నిర్వహించడానికి సంబందిత కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-02-2025


# విద్యార్థులు జీవన నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలి

## సి.డ.బ్ల్యూ.సి. సభ్యులు కజాంపురం దామోదర్

**ఐనవోలు,25ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్యతోపాటు జీవన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సి.డబ్ల్యూ.సి. సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాం పురం దామోదర్ అన్నారు. మంగళవారం ఐనవోలు మండలంలోని పున్నేల్ లోని ఏకశిల ఈ టెక్నో స్కూల్ లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యతోపాటు సహవిద్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ పాఠశాల విద్యార్థులకు సూచించిన స్వీయ అవగాహన, సహానుభూతి, ఇతరులతో మాట్లాడే విధానం, సృజనాత్మకత ఆలోచన, సమయస్ఫూర్తి వంటి జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలని అన్నారు. తాము ఎన్నుకున్న లక్ష్యం వైపు చేరుకుంటున్న క్రమంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ, వక్రమార్గాల వైపు పోకుండా ఉండాలని సూచించారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య మాట్లాడుతూ... విద్యతోపాటు వినయాన్ని కలిగి ఉండాలని, ఇంట్లో ఉన్న వయోవృద్ధులతో ప్రేమగా గౌరవంగా మాట్లాడాలని, వారి అనుభవాల నుండి ఎన్నో విషయాలను నేర్చుకోవాలని సూచించారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి



తేరాల యుగంధర్ మాట్లాడుతూ.. సమయం విలువైనది దాన్ని సెల్ఫోన్ లో వృధా చేయకుండా ఇంట్లోని నానమ్మ, తాతయ్యలతో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ... విద్యార్థులు విద్యలో పోటీతత్వాన్నీ అలవరచు కోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అసాంఘికమైన అలవాట్లకు మొగ్గ చూపుతు న్నారని, అనాలోచితంగా అలాంటివాటి వైపు పోకుండా ఉన్నతమైన ఆలోచనలు చేయాల న్నారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వెంకటేశ్వర్లు పాటలు పాడారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. బాబు అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించి పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి

## కార్యదర్శులపై గ్రామపంచాయతీల నిర్వహణ భారం

## కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించిన పంచాయతీ కార్యదర్శులు



**వర్ధన్నపేట,25ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపుతో పాటు నూతనంగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం యాకుబ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీలలో నిధుల లేమి, పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి/2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదన్నారు. తద్వారా గ్రామ పంచాయతీల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శుల పై పడిందని గత సంవత్సర కాలం నుండి ట్రాక్టర్ నిర్వహణకు డీజిల్, ట్రాక్టర్ రిపేర్, త్రాగునిటీ పైపుల లీకేజిల మరమ్మత్తు, గేట్ వాల్, హ్యాండ్ పంపు, మోటర్ ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారిందని వాపోయారు. ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు చెల్లింపులు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్యారాణి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన లకు వినతిపత్రం అందజేసి, తమ గోడును విలపించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, అసోసియేట్ అధ్యక్షులు పోలు రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

# బండి సుధాకర్ గౌడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

## కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ఐనవోలు,25ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని గౌడ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఐనవోలు మండలంలోని పంతిని గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు అవకాశం కల్పించాలని కోరుతూ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామంలో జన్మించిన బండి సుధాకర్ గౌడ్ సముద్రం లాంటి కాంగ్రెస్‌లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు టీపీసీసీ అధికార ప్రతినిధి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరొందిన నేతగా రాష్ట్ర అధినాయకత్వానికి నమ్మినబంటుగా ఉన్న సుధాకర్ గౌడ్ సేవలను ఢిల్లీ పెద్దలు గుర్తించి, ఆయనకు రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేశం, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి మహేందర్, చిర్ర శ్రీధర్, బండి రమేష్, మదూరి



రాజు(చిన్న), బరిగెల స్వామి, బండి శ్రీనివాస్, మదూరి రాజు, సమ్మెట రాజు, దంసాని ఎల్లకుమార్, కల్లెపు రాములు, సమ్మెట శ్రీను, బండి రమేష్, మేకల సుధాకర్, గుర్రపు రాము, దంసాని రాము, దంసాని బాలు, దాసరి రాజు, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద సౌకర్యాల కల్పన.. బందోబస్తు ఏర్పాటు

## యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

## రాచకొండ భువనగిరి డి సి పి రాజేష్ చంద్ర



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశద్య చర్యలు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పాటు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని, అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం రోజు మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్.ఏ సి పి రాహుల్ రెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో బిజెపి నాయకుల ఎమ్మెల్సీ ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మంగళవారం మార్నింగ్ వాక్ లో ఉపాధ్యాయులు , ఉద్యోగులను కలిసి బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరైయ్య ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్నమైల్ కి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరిన ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గార్గే . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డాకయ్య,ముత్యాల సాయిబాబా,చీకట్ల రాజు,శంకర్,రాజా సింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలిపించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ల ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత గా ఓటు వేసి గెలిపించాలని బోర్లం గ్రామ నాయకులు పట్ట బద్రుల ఇంటికి వెళ్లి ఇంటింటా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నర్సింలు, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వం రెడ్డి, పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, బోర్లం పార్టీ మాజీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, పార్టీ నాయకులు మన్నె చిన్న సాయిలు, పుట్టి లక్ష్మణ్, మన్నె రమేష్, డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఉరేసుకొని ఒకరు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్ మండల పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన రమొల్ల బాబు (30) తాగుడు బానిసై ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పని లేకుండా గడిపేస్తున్నాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 24న రాత్రి 10 గంటలకు ఇంటికి చేరుకుని తన భార్య రోజాను మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని కోరాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపానికి గురైన బాబు ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకుని ఉరివేసుకున్నాడు. విషయం గమనించిన అతని తండ్రి ఎల్లయ్య, తమ్ముడు నవీన్ తలుపులు తెరిచి చూడగా బాబు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే అతడిని కిందకు దించి చూడగా ఇంకా ప్రాణాలు ఉండడంతో 108 అంబులెన్స్ ద్వారా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స అందించగా రాత్రి 11:50 గంటలకు వైద్యులు బాబు మృతిచెందినట్లు ధృవీకరించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాన్సువాడ 7వ వార్డు పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని 6 7వ వార్డు పరిధిలో మంగళవారం వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గొండ ఆధ్వర్యంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. బాన్సువాడ పట్టణం పరిధిలోని 6,7,వ వార్డు లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సిగొండ , వడ్ల శివ , వరల రమేష్ , ఫారుక్ తదితరులు, పాల్గొన్నారు.

# సమస్య తెల్తే చాలు.. స్పందించడం ఆ కార్యదర్శికి అలవాటే.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

ఏదైనా గ్రామంలో సమస్య తన దృష్టికి వస్తే వెంటనే స్పందించటం పరిష్కరించడం ఆ గ్రామ కార్యదర్శికి అలవాటే. మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న బి. చిరంజీవి తన దృష్టికి గ్రామంలో పరిశుభ్రత గురించి గానీ ,వీధిలైట్లు గురించి గానీ, బోర్లు పనిచేయని విషయం ఎవరైనా తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించటం తన కర్తవ్యంగా భావించేవాడు .ఈమధ్య పని చేయని బోర్లు విషయం గురించి గ్రామస్తులు కొంతమంది తన దృష్టికి రాగానే యుద్ధ ప్రాతిపదికన మరమత్ పనులు చేసి శభాష్ అనిపించుకున్నాడు.



# అదనపు బ్రేకర్‌కు ఛార్జ్

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

కోడుమూరు సబ్టేషన్ నందు అదనపు బ్రేకర్‌ను డిఈ నంబూరి రామారావు ఆధ్వర్యంలో చార్జి చేయడం జరిగింది. ఈ బ్రేకర్ ద్వారా కోడుమూరు పరిధిలోగల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించుటకు వీలు కలుగనుంది.ఈ కార్యక్రమంలో ఏడి ఎం ఆర్ టి బద్రు పవర్,ఏడీలు లు రమేష్ ,తిలక్ ,ఏఈలు శ్రీధర్ ఉమామహేశ్వరి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# 15 నెలలకే రేవంత్ పాలనపై ప్రజల్లో విరక్తి

మొదటి పేజీ తరువాయి)..

తరహాలో రేవంత్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లినా కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని, హెూంశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖలకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్థుడైన రేవంత్‌రెడ్డి, తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తాడా? అని ప్రశ్నించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మలిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బండారు రవీందర్, సీక రవి, ఎంపీటీసీ మాజీ సభ్యులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సుమారు 700 మంది తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నెలల్లోనే అధికార పార్టీని వదిలి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారంటే కాంగ్రెస్ పాలన ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఇది రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు సానుకూల పవనాలకు సంకేతమని తెలిపారు.

కేసీఆర్ పాలనను బీజేపీయే ప్రశంసించింది : రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రశంసించిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ 450 రోజుల పాలనలో రోజుకొకరు చొప్పున 450 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. గోదావరి జలాలను 80 మీటర్ల నుంచి 618 మీటర్ల పైకి తీసుకొచ్చి కేసీఆర్ కొండపోచమ్మసాగర్‌ను నింపారని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించారని గుర్తుచేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (26-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/26/2025 6:40 AM Page 8



## రాష్ట్రంలో పోలీసుల ఆత్మహత్యలపై కలిగిస్తున్న ఆందోళన?

- భువనగిరి రాచకొండ పోలీస్ శాఖలో మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం
- ఏ ఆర్ మహిళా కానిస్టేబుల్ అనూష ఆత్మహత్య??
- కారణాలపై పోలీస్ శాఖ విస్మయం



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న వరస ఆహాత్మహత్యలు ఆ శాఖలో, ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో శాంతి భద్రత లు గాడి తప్పకుండా దేగకన్నేసి న్యాయం, ధర్మం, శాంతిని అదుపులో ఉంచేందుకు అహర్నిశ లు కష్టపడే పోలీసులు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న విషయంపై పరిశీలకులలో చర్చాంశనీయంగా మారింది. పోలీసులు ప్రజల మాన ప్రాణాలను కాపాడేందుకు ఎల్లప్పుడూ ముందుంటుంటారు. అంతేగాక క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలకు పాల్పడాలను కున్న వారిని గుర్తించి వారిలో మనోధైర్యం కల్పించేందుకు కృషి చేయడమే గాక బ్రతుకుపై భరోసా కల్పిస్తుంటారు. అంతేగాక ఆత్మహత్యలే శాశ్విత పరిష్కారాలు కావని హితో పలుకుతుంటారు. అంతేగాక తీవ్ర మనస్తాపంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి జీవితాలలో ఆరు ఆశలు కల్పించే భరోసా కల్పిస్తున్న పోలీసులే ఆత్మహత్యలకు పాల్పడడం ఏంటని పలువురు ఆశ్చర్య చెక్కితలవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఏ ఆర్ మహిళా కానిస్టేబుల్ అనూష ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2020 బ్యాచ్కు చెందిన అనూష గత ఐదు సంవత్సరాలుగా భువనగిరిలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంన్నారు. ఆమె ఈ కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారన్న విషయంపై పోలీసులు విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆమె మృద్ర దేహానికి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అనూష ఆత్మహత్య కారణాలపై అధికారులు ప్రకటించాల్సి ఉంది. ఏదేమైనా భువనగిరి రాచకొండ పోలీస్ పరిధిలో చోటు చేసుకున్న అనూష ఆత్మహత్య సంచలనం కల్పిస్తుంది?

## మార్చి 1న లక్ష రేషన్‌కార్డులు..

(మొదటి పేజీ తరువాయి)..

చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. రాష్ట్రంలో 2014 నుంచి కొత్త కార్డులు జారీ చేయలేదు. ఈ క్రమంలో లబ్ధిదారుల సంఖ్య చాలా పెరిగింది. ఈ పది సంవత్సరాల్లో పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇది వరకే ప్రజాపాలన, గ్రామ సభల్లో అప్లికేషన్లు పెట్టుకో, ఇటీవల మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మార్చి 1 న మూడు జిల్లాల పరిధిలో దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో ఇరవై రెండు వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, హైదరాబాద్ నగరంలో 285 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

మూడు జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీ : రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ప్రస్తుతానికి మూడు జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమైంది. మార్చి 8 తరువాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని అధికారులు తెలిపారు. మార్చి 1న మూడు జిల్లాల పరిధిలో దాదాపు 1.12 లక్షల మందికి కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేల మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశార్న హైదరాబాద్ నగరంలో కేవలం 285 మందినే గుర్తించారు. నగరంలో ఇంకా 83 వేల కుటుంబాలను పరిశీలించాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లో మాత్రం మార్చి 8 తర్వాత : రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు(మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ) జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రస్తుతానికి ఈ మూడు(హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ) జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి సర్కార్ సిద్ధమైంది. మార్చి 8 తరవాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

గృహిణి పేరుమీద రేషన్ కార్డులు : కొత్త రేషన్ కార్డుపై ప్రభుత్వ లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలు ఉండే అవకాశం ఉంది. రేషన్ షాపు నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, అడ్రస్ తదితర సమాచారంతోపాటు, ఆధునిక సాంకేతికతగా బార్ కోడ్ లేదా క్యూఆర్ కోడ్ పొందుపరిచే యోచనలో ఉన్నారు. రేషన్ షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్, బయోమెట్రిక్ విధానం ద్వారా నిత్యావసర సరఫరా సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే పారదర్శకత పెరిగి, అనర్హులకు రేషన్ సరఫరా నివారించేందుకు వీలవుతుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుమీద అందజేస్తోంది. రేషన్ కార్డులను కూడా గృహిణి పేరుమీద జారీ చేయాలని నిర్ణయించింది. ఈ చర్య ద్వారా కుటుంబాలకు సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు.

## రాష్ట్రంలో మెగా డ్రైపోర్ట్ ఏర్పాటు



(మొదటి పేజీ తరువాయి)..

ఉత్పత్తి అవుతున్న జనరిక్ మందులు, వ్యాక్సిన్లలో తెలంగాణ వాటా రోజురోజుకీ పెరుగుతోందని వ్యాఖ్యానించారు. దాదాపు 200కు పైగా దేశాలకు ఏటా ఐదు బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశ, విదేశాలకు చెందిన సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

11 కంపెనీలతో ఒప్పందాలు : బయో ఆసియా సదస్సు మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం 11 కంపెనీలతో ఒప్పందాలు కుదర్చుకుంది. గ్రాన్యూల్స్, ఆర్బిక్యులర్, ఐజాంట్, బయోలాజికల్ ఇ, విర్చో, విరూపాక్ష, జూబిలెంట్, విమ్తా, అరజెన్, భారత్ బయోటెక్, సాయి లైఫ్ సైన్సెస్‌లు తమ పెట్టుబడులను పెట్టేందుకు అంగీకరించారు. కాగా ఇప్పటికే గ్రీన్ ఫార్మా సిటీలో 6 కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి.

## ప్రభుత్వ ఆదేశాల విరుద్ధంగా

# వార్డెన్‌లు వ్యవహరిస్తే కఠిన చర్యలు

- విధుల్లో అలసత్వం వహించిన ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి సస్పెండ్
- పేదరికం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే, తల్లిదండ్రుల ఆశలను సాధించాలంటే కష్టపడి చదవాలి హితో పలికిన జిల్లా కలెక్టర్
- 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులలో చదువుల అవశ్యకత, భవిష్యత్తు ప్రాముఖ్యతను తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పేద విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులు ఆగిపోకూడదు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. వసతి గృహాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం బోర్డర్లు విద్యార్థులకు ఉత్తమ విద్య బోధించడంతోపాటు అహల్లాదకరమైన వాతావరణంలో వసతి సౌకర్యం కల్పించటంతో పాటు వారికి ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన వృశ్చిక భోజనం వడ్డించకపోతే కఠిన చర్యలు తప్పవని వసతి గృహాల వార్డులపై కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఎస్ ఎస్ సి పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులలో విద్య అవిశ్యకత. వారి భవిష్యత్తుపై ప్రేరణ కల్పిస్తూ ప్రసంగించారు. మరో 25 రోజుల్లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుతూ, వారి వారి తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ హనుమంతరావు తనదైన శైలిలో హితవుపలికారు. విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి వారి భవిష్యత్తుకు మొదటి మెట్టని గుర్తు చేశారు. విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మ శక్తితో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందించే విధంగా వార్డెన్ లో ఉపాధ్యాయులు కృషి చేయాలని వివరించారు. పేదరికం నుండి ఉన్నత స్థాయికి ఎందుకు కేవలం చదువు ఒకటేనని కలెక్టర్ గుర్తు చేశారు.



### ప్రభుత్వ వసతి గృహాలలో వార్డెన్‌లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

దారిద్రరేఖకు దిగవనున్న పేద విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులు ఆగిపోకూడదన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ వివరించారు. అంతేగాక కార్పెట్ స్థాయి పాఠశాలల దీటుగా వసతి గృహాలలో విద్యాభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు అహ్లాదకరమైన వసతి సౌకర్యాలు కల్పించడమే గాక వారిలో జ్ఞాపకశక్తి పెంచేందుకు కొత్త మెనూ ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. అయితే కొందరు వసతి గృహాల వార్డెన్లు, అలసత్వం వహిస్తూ పాత మెనూ ప్రకారం వడ్డింపులు నిర్వహిస్తున్న వసతి గృహాలకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కఠిన చర్యలు చేపట్టడం గాక పలు వార్డలను అక్కడికక్కడే సస్పెన్షన్ ఉత్తర్ ఇస్తూ వారిలో దడ పుట్టిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చరిత్రలో ప్రసంగా జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలో అధికార యంత్రాంగం విస్తూ పోయే విధంగా మెరుపు తలఖీలు నిర్వహిస్తున్నారు. అంతేగాక విద్యార్థిని విద్యార్థులలో విద్యా ఆవశ్యకత, భవిష్యత్తు ప్రణాళికలపై దిశా నిర్దేశం చేస్తూ అధ్యాపకులకు వారి బాధ్యతలను తెలుపుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చరిత్ర సృష్టిస్తున్నారు. జిల్లాలోని ఏ ప్రభుత్వ వసతి గృహాలలో ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించడం విశేషం. తదనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్టి పోస్ట్మెట్రిక్ హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి నూతన మెనూ ప్రకారం విద్యార్థినులకు ఎందుకు భోజన సౌకర్యాలు అందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ జారీ చేశారు. గతంలో తనిఖీలు నిర్వహించినప్పుడు హెచ్చరించి షో క్రాజ్ నోటీసులు జారీ చేసిన పద్ధతి మార్చుకోకపోవడంతో పదవ తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థులకు నష్టం ఇచ్చే విధంగా వార్డెన్ వివరిస్తున్నట్లు కలెక్టర్ గ్రహించి సత్తర చర్యలు చేపట్టారు. విద్యార్థినుల కోరిక మేరకు స్టడీ చైర్ రైటింగ్ ప్యాడ్స్ లను అందజేసి నందులకు, ట్రైన్ పనులు పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను అందజేస్తానని కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు హామీ ఇవ్వడం, అంతేగాక ప్రతి విద్యార్థిని దగ్గర ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీలను వారి దగ్గర ఉంచుకోవాలని సూచించడంతో విద్యార్థినిలలో ఉత్సాహం కనిపించింది. ఇదే ఉత్సాహంతో కష్టపడి చదువుతూ ఎస్ఎస్సి పరీక్షలలో 100% ఉత్తీర్ణత శాతం తేవాలని జిల్లా కలెక్టర్ మంత్రం వార్డులను ఉపాధ్యాయులతో కోరారు.

## సహాయ చర్యలకు ఆటంకంగా నీటి ఊట, బురద

మొదటి పేజీ తరువాయి)..



అనంతరం డిప్యూటీ సీఎం మాట్లా డుతూ.. ప్రమాద స్థలంలో 40 నుంచి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలి పారు. ఈ బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామని వివరించారు. ఎడమ కాల్వ టన్నెల్‌లో 11 కిలోమీటర్ల తర్వాత నీరు ఉందన్నారు. అయినప్పటికీ 11.5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని చెప్పారు. 13.50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇక్కడి నుంచి ఎయిర్ సప్లై పైప్‌లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని తెలిపారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీఎస్ఐ, ఎంజీఆర్ఐ అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి ఉందని, రాళ్లు ఉన్నా కనిపించడం లేదని అన్నారు. 15 అడుగుల ఎత్తులో 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని ప్రతినిధులు, అధికారులు వివరించారు. ప్రస్తుతం టన్నెల్‌లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, దాన్ని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని అన్నారు. కన్వేయర్ బెల్ట్‌కు బుధవారం సాయంత్రం లేదా ఎల్లుండిలోగా మరమ్మతులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల బురదను బయటికి తీయొచ్చన్నారు. వీటిని మరింత త్వరితగతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీలను తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో గంటకు 3600 నుంచి 5వేల లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలి నుంచి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్‌లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. వాటర్ ఫ్లోటింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని చెప్పారు. ఇంజినీరింగ్ అధికారులతోపాటు సహాయక చర్యలు చేపట్టిన వారితో ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నట్టు చెప్పారు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని చెప్పారు.

పదేండ్లపాటు పెండింగ్‌లో పెట్టి ఇప్పుడు విమర్శలా : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

పదేండ్లపాటు ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి.. ఇప్పుడు జరిగిన టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ నేతలు రాజకీయ విమర్శలు చేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేయడం కూడా ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చన్నారు. ఏ టన్నెల్ నిర్మాణం జరిగినా లీకేజ్‌లు సర్వసాధారణం అని, సొరంగం తవ్వకాల సమయంలో ఏర్పడిన లీకేజ్ ప్రమాదానికి కారణం అయి ఉండొచ్చని చెప్పారు. ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్మీ, నేవీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఇతర ఏజెన్సీలు సమిష్టిగా పని చేస్తున్నాయని, వేగంగా, సురక్షితంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. డీ వాటరింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికుల కోసం నిరంతరం ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ మంగళవారం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తాజా సమాచారం కోరగా, ప్రధాని మోడీ ఇప్పటికే సీఎంకు ఫోన్ చేసి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రమాద స్థలంలో పరిస్థితి తీవ్రంగా ఉందని, నీటి ప్రవాహం సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తోందని చెప్పారు. టన్నెల్‌లోని మట్టి దిబ్బలను తొలగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని వివరించారు. టన్నెల్‌లోని సహజ రాతి నిర్మాణాలు సడలడంతో అకస్మాత్తుగా నీరు, మట్టి ప్రవహించా యన్నారు. ఇది అత్యంత క్లిష్టమైన పరిస్థితి, దీనిని పరిష్కరించేందుకు సాంకేతిక నిపుణులు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ.శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టన్నెల్ రంగనిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాఖండ్ దుర్ఘటన రెస్క్యూ ఆపరేషన్ నిపుణుల బృందం, జేపీకి చెందిన పంకజ్ గౌర్, నేవీకి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్కు, కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫెయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రాకు చెందిన పాపయ్య, అధికారి సదానందం, ఉత్తరకాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగకు చెందిన కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు

### హన్మకొండ డి.ఐ.ఈ.ఓ.ఆఫీస్ ముందు పి.డి.ఎస్.యు. ధర్నా



హన్మకొండ,25ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్ల కు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డి.ఐ.ఈ ఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా డి.ఐ.ఈ.ఓ. ఏ.గోపాల్‌కి సమర్పించారు. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100 రెట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఒక కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు, సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు.ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృధ్వి, వీరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999